
ఆమె ప్రార్థన
జె. స్వర్ణలత



S ... త్తకోట... కొత్తకోట" అరు న్నాడు కండక్టర్. సూట్‌కేస్ చేతిల తీసుకుని బస్‌దిగాను. 'కొత్తకోట' అన్న నే బోర్డుతో నిలబడ్డ చిన్న స్టాల్ తప్ప అక్కడ కాకాహోటల్ లాంటిదికూడా లేదు. ఊరి దిక్కు చూపిస్తూ ఏరో మార్క్.

దూరంగా చీకట్లో చిన్న చి కాంతి చుక్కల్లా దీపాలు... దట్టంగా విస్తరి ుకున్న చెట్ల మధ్య దారి. నడవడం మొదల పెట్టాను.

చలిగాలి రివ్వున వీస్తోంది. అ ఇటూ చేలు, మధ్యలో చిన్న చిన్న చెఱువ ... ఉన్న కొద్దికాంతిలో — మెరుస్తున్న అ డక్కడా డొంకల్ని అల్లుకున్న తీగలకి ఒత్తు పూచిన అడవి పూలపరిమళం...

చాలా హాయిగా నడిచాను దూ న్నంత కాంతి చుక్కలు, వెలుతురు వె ల్లా కనబడేంత దగ్గర కొచ్చాను. అం ఊరు దగ్గరైందన్న మాట! విజిల్ వేస్తూ డుస్తున్న నేను ఒక్కసారి సడన్‌బ్రేక్ పడ్డ ఆగిపోయాను.

తెల్లటి చీర కట్టుకొన్న ఆడది ట్ల మధ్య నుంచి నడుస్తూ కనబడింది. అం లో అబ్‌నార్మాలిటీ ఏమిటంటే... ఆవిడ రెం చేతుల్తో పెద్ద పళ్లాన్ని పట్టుకుని నడుస్తోం అందులో వెలుగుతున్న దీపం ఉంది. అది ఆ ని స్పష్టం చేస్తోంది. వయస్సులో ఉన్న స్త్రీ. ంత దాచిపెట్టినా దాగని యవ్వనం గ్లో . జుట్టు విరబోసుకుని ఉంది. నుదుటున ణీకాసంత బొట్టు నిప్పుపువ్వులా ఉంది. ఆమె ుని ఛాయ చివరి వరకూ విప్పుకుంటూ వెళ్లి తే, మిగిలిన లేత మొగలి రేకు రంగులో ంది.

చాలా సిల్లీ ఆలోచన నా మనసులోకి వచ్చింది.

'నా రాక తెల్సుకొని స్వాగతం చెప్పడాని కొస్తుందా?'

ఆమె ఏదో ట్రాన్స్‌లో ఉన్నదా లా నడవడమే తన ధ్యేయంగా నడిచి వె పోతోంది. ఆమెలో ఏదో అసహనత. అది నుష్యులకతీతమైనది కాదు కదా! ఆ ఆ చన నా శరీరాన్ని కొద్దిగా కదిలించింది.

"దయ్యాలైతే చీకటిని కోరుకుం యి కాని, పని గట్టుకుని, దీపాన్ని పట్టుకుని నడవవు" అని ధైర్యం చెప్పుకుని, ఆవిడ్ని అనుసరించడానికి నిర్ణయించుకున్నాను. చేతిలో సూట్‌కేస్ కూడా నా ఉత్సాహానికి అడ్డురావడ లేదు.

ఆమె వెనకే నడుస్తూ వెళ్లిన ను ఆమె సెటిల్ అయిన చోటుకి షాక్ తిన్ను. అదో స్మశానం. బూడిద కుప్పలు, కీ బాసరగా అల్లుకున్న పొదలు, చెట్లు, తెల్లని మాధులు. చిట్టచివరి మజిలీ... మనిషి దీర్ఘమై పరుగుకి అస్థిత్వానికి ఫుల్‌స్టాప్ పెట్టే ఆ చోటు, పగలుచూస్తే గుండెల్ని బాధగా కఠిన గా నిమిరే విషాదం. రాత్రి అన్నింటినీ డామి ట్ చేస్తూ భయం. స్పిరిట్స్ స్పిరిట్ మీద భయం. ఆ భయాన్ని కూడా విదిల్చేసుకుని, ఈ డ ఇక్కడ వెలిగిస్తున్న రాచకార్యమేమిటి? ఉన్న ప్రశ్న నా మనసుని ఉత్కంఠతో తరుమ తోంది.

సూట్‌కేస్ క్రిందపడేసి దాని మీద కూలబడ్డాను. ఆమె ఏదో పూజ చేసింది. అస్పష్టంగా చదివింది. ప్రదక్షిణాలు చేసింది. చేతులు గాల్లోకి చాచి, ఏదో ఆహ్వానిస్తున్నట్లుగా చేసింది. తర్వాత ఓ గాలికెరటం కదలికకి దీపం ఆరిపోయింది. ఏం జరుగుతోందక్కడ? ఎవర్ని ఆహ్వానిస్తోందావిడ?

ఇంట్రస్ట్‌తో చచ్చిపోతున్నాన్నేను.

దగ్గర్లోనే నక్కకూత, వెదురు పొదల మధ్య నుంచి దొర్లివచ్చిన గాలి ఈలలు... ఆ చోటు... చీకటి, ఆవిడ, ఆ నిశిధివేళ అనుమానపు వగరుతో నా మనసు వెగటుగా అయింది.

కళ్లు చించుకుని చూస్తూ చాలా సేపు కూర్చున్నాను.

హఠాత్తుగా స్ఫురించింది ఈవిడ 'విచ్' కాదు కదా... విచ్‌క్రాఫ్ట్... మంత్రగత్తె... ఎందుకో ఆ ఊహలో నా శరీరం జలదరించింది.

లేచి నిలబడి, ఊరివైపు నడిచాను.

నాగరికత పొటమరించని మారుమూల పల్లె ఇది. కరెంట్ కూడా లేదు. అక్కడక్కడ లాంప్ పోస్ట్‌లున్నాయి. స్తంభాల చివర గాజు అద్దాల గూట్లో భద్రంగా బంధించబడిన ఎర్రని వెలుగు పువ్వు.

ఆంధ్రదేశంలో ఎక్కడైనా ఎదురయ్యే పల్లె పరిసరాలు: రచ్చబండ, చిన్నగుడి, చెరువు.

చెరువు ఒడ్డునే మా వెటర్నరీ హాస్పిటల్ కూడా. నన్ను వెటర్నరీ డాక్టరుగా అపాయింట్ చేసారు. వరండాలో పడుకుని నిద్రపోతున్న కాంపౌండర్ని లేపాను. నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

"మీరు కరెక్ట్ టైమ్ చెప్తే బస్సు దగ్గరకి వచ్చేవాడ్ని సార్. భోజనం చేసారో... లేదో... నిమిషాల మీద మా ఇంట్లో... అతని మాటని కట్ చేసాను.

"మధ్యలో భోజనం చేసాను".

అతను మంచం లోపలవేసి, దుప్పటి పరుస్తుంటే అడిగాను "దార్లో ఎవరో ఒకావిడ కనబడిందయ్యా- చేతిలో దీపంతో..."


అతని మొహంలో ముందు ఓ వెగటైన భావం, తర్వాత ఆసక్తి.

"ఆవిడ పేరు కాత్యాయిని లెండి. ఏం చేస్తుందో చూసారా?"

"ఏదో పూజ చేసింది."

"ఆవిడ మంత్రాల మారిది" అని అత తనలో తను స్వగతం చెప్పుకున్నాడు.

మంచం మీద వాలి కళ్లు మూసుకున్నాను. ఆ లేత మొగలి రేకు ఛాయ, బరువైన



యవ్వనపు ఫ్లెష్ నన్ను వెంటాడుతున్నాయి. నా మీద నాకే కోపం వస్తూంది.

'ఆఖరికి శవమైనా దాంట్లో యవ్వనం, అందం వెతుక్కునేంత వెధవ మనసా నాది!'

కాత్యాయిని మీద ఆలోచనలతోనే నిద్రలోకి జారుకున్నాను.

*　　*　　*

కొత్తకోట బాగా చిన్న ఊరు. ఊరి మధ్యలో ఉన్న చిన్న హోటల్ ప్రపంచానికి లింక్‌ని ఏర్పరుస్తూ ఉంటుంది. అక్కడే నలుగురు పెద్ద మనుష్యులు కూడతారు. లోకాభిరామాయణం నడుస్తుంది.

అక్కడ కొందరు ఫ్రెండ్సయ్యారు నాకు.

ఓ రోజు నేను కాత్యాయిని గురించి మాట్లాడుతున్నాను. ఒక రకమైన నిశ్శబ్దం ఆవరించుకుందక్కడ. ముఖ్యంగా దొరబాబు మొహం ఎర్రగా కందిపోయింది.

"అది ఊరిని నాశనం చేస్తోంది" అన్నాడు వణుకుతున్న గొంతుతో. మిగిలిన వాళ్లు అతన్ని సమర్థించినట్లే చూశారు. మాట్లాడనిది రాఘవ ఒక్కడే. అతను స్కూల్ టీచర్. సమావేశం ముగిసి ఎవరిళ్లకి వాళ్లు బయల్దేరారు.

రాఘవ, మున్సబుగారబ్బాయి, నేను, ముగ్గురం నడుస్తున్నాం.

"కాత్యాయిని పేరెత్తితే దొరబాబు అలా అయిపోయాడేమిటి?" అన్నాన్నేను.

"అతని కావలసిన మరదలవుతుంది తమ్ముడి భార్య"

అదో షాక్ నాకు.

"ఇంతమంది ఉండీ ఆవిడెందుకలా వదిలేసారు?"

రాఘవ అన్నాడు "కాత్యాయినిది ప్రేమ వివాహం. నూతన వధువుగా భర్తతో ఈ ఇంట్లో అడుగుపెట్టింది. మామగారు గడప తొక్కనివ్వలేదు. దాంతో వేరే కాపురం పెట్టారు. ఓ పిల్లాడు పుట్టాడు. దురదృష్ట వశాత్తూ కాత్యాయిని భర్త చనిపోయాడు".

"పాము కాటు వల్ల" మున్సబుగారబ్బాయి గుర్తు చేసాడు.

"అప్పట్నుంచీ ఒంటరిగా బ్రతుకుతూ పిల్లాడ్ని హాస్టల్లో పెట్టి చదివిస్తోంది" రాఘవ. మనసులో ఉద్దేశ్యం బైటకి చెప్పకుండా దాస్తున్నాడు. నాకర్థమవుతూంది.

"సమాధి దగ్గర ఆవిడ అర్ధరాత్రి పూజలు

## దొంగతనం

"మీకొట్లో దొంగతనాలను పూర్తిగా అరికట్టావా! ఎలా?" ఆశ్చర్యంగా అడిగాడు శ్రీను.

"ఓమెల్లెకన్ను వాడ్ని కొట్లోకూర్చోబెట్టాలే" అసలు సంగతి చెప్పాడు సత్యం.

పద్మశ్రీ (మాణిక్యారం)

## అయ్యబాబోయ్

రైల్వేస్టేషన్ ఎంక్వైరీలో కౌంటర్ క్లర్క్‌ని అడిగాడు వాసు.

"సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఎన్ని గంటలకు వస్తుంది"

పనిలో ఉన్న ఆ క్లర్క్ 'వన్ మినిట్' అంటూ పనిలో మునిగిపోయాడు.

"అయ్యబాబోయ్...ట్రైన్ వచ్చేస్తోందా" అంటూ ప్లాట్‌ఫారం వైపు పరుగుతీసాడు వాసు.

\- కె.వి.మధుసూదనరావు

చెయ్యడం అర్థరహితం" అన్నాను.

"మంత్రాల మారి మరి" అన్నాడు మున్సబు కొడుకు అక్కసుగా.

రాఘవ నిశ్శబ్దమై పోయాడు.

*　　*　　*

పల్లెలో రోజులు బాగానే గడిచిపోతున్నాయి. ముఖ్యంగా రాఘవ స్నేహం. అతని భార్య అరుణకూడా ఆప్యాయంగా పలకరిస్తుంది.

ఆ రోజు నేను, రాఘవ ఎటిగట్టుకెళ్లాం. ఏట్లోనీళ్లు పల్చగా, స్వచ్ఛంగా ఉన్నాయి, అడుగున గులకరాళ్ల కదలిక కూడా కనబడేంతగా. ఓరాయి మీద కూర్చున్నాం. ఏటవతల చిట్టడవిలా ఉంది. ఈత చెట్లకి కల్లుకుండలు. నీళ్లమీదకి వంగిన చెట్ల కొమ్మల చివర అల్లుకున్న బంగారు పిచ్చుక గూళ్లు.

అక్కడికి దగ్గర్లో ఉన్న ఓ గుట్ట మీదున్న చిన్న పాక వైపు చూస్తూ అన్నాడు రాఘవ "అదే కాత్యాయిని ఇల్లు"

"నిజంగానే ఏదో మంత్రగత్తె ఇల్లులా ఉంది" సాలోచనగా అన్నాను.

"మీరు మీకోణంలోనే ఆలోచించకండి. ఒంటితనం,యవ్వనం,అందం...ఎవర్ని వురి కొల్పవు? రక్షించుకోవడానికి ఆవిడ వేసుకున్న మాస్కని ఎందుకనుకోరు? దొరబాబుకీ ఆవిడకీ మధ్య కోర్టు వ్యవహారాలున్నాయి. దొరబాబుకి ఆవిడంటే కోపం. దాదాపు మోతుబరులందరికీ. ఆ కోపాన్నంతా జనంలోకి ఇంజెక్ట్ చేస్తున్నారు. రిజల్ట్ దారుణంగా ఉంటుంది ఆ నాటెం మరోవైపు చూపించాడు రాఘవ.

"టౌన్‌లో ఉంచి పిల్లాడిని చదివిస్తున్న కాత్యాయిని ఈ అనవసరపు గొడవల్లో ఇరుక్కోకుండా, హాయిగా ఏ చిన్న ఉద్యోగమో చూసుకుని వెళ్లిపోవచ్చు కదా! సిటీస్‌లో ఈ ఎక్స్‌ప్లాయిటేషన్ లేదనను కాని ఇక్కడ కంటె తక్కువే.

"అవును.. నిజమే..." ఒప్పుకున్నాడు రాఘవ.

అస్తమిస్తున్న సూర్యుడు. శిథిలావస్థలో ఉన్న పాక. అందులో మొగలి పొత్తులాంటి ఆడది. ఏదో ఇబ్బందికరమైన భావన నా మనసులో.

*　　*　　*

రోజులు గిర్రున తిరుగుతున్నాయి. నాన్నగారి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది, రెండు మూడు సంబంధాలు రడీగా ఉన్నాయని, అమ్మాయిల్ని చూసుకోవడానికి రావాల్సిందిగా రాసారు. పదిహేను రోజులు సెలవు పెట్టేసి, ఊరెళ్లాను.

తిరిగొచ్చేసరికి ఊరు బాగా గందరగోళంగా ఉంది. అందుకు కారణం, చిన్న పిల్లలు ఎక్కువగా చనిపోతున్నారు.

రాఘవ విచారంగా అన్నాడు "దొరబాబు ముఠా తెలివైన వాళ్లు ప్రకాశం. తమ అవకాశవాదాన్ని, స్వార్థాన్ని ప్రజల నెత్తిమీద రుద్దుతున్నారు. కాత్యాయిని మీద పెద్ద అభియోగం వచ్చింది.

కాత్యాయిని ఊరి మీద కక్షతో పిల్లల్ని చంపుతోందట... "దొరబాబు ముఠా ప్రచారం చేస్తున్నారు. చూస్తూ ఉండు... ఎప్పుడో జనం తిరగబడతారు."

"అంటే చంపేస్తారా?"

"మూఢనమ్మకాల వెనకే పాపభీతి ఉంటుం

దిగా. చంపరుగాని మంత్రాలు చదవకుండా నేట్లో పళ్లురాలగొట్టేస్తారు. అమెని నిర్వీర్యం చాల్ని చేస్తే చాలు.

"మనలాంటి వాళ్లు చూస్తూ ఊరుకోకూడదు రాఘవా. అసలు రేపు టౌన్‌కెళ్లి డాక్టర్ని తీసుకొచ్చి, పిల్లల చావుల గురించి కారణం తెల్సుకోమందాం" అన్నానేన్నను. రాఘవ అంగీకరించాడు.

కాని ఆ శ్రమ మేముపడే అవసరంలేకుండా ఆ రాత్రి జనం చెలరేగారు, మ్మర్ల పిల్లలిద్దరు చనిపోవడంతో.

దివిటీలు పట్టుకుని, కర్రలు చేతపుచ్చుకుని కదిలివెళ్తున్న ఆ జనప్రవాహం వెనకే నేనూ పరిగెత్తాను. నాకందిన చిట్టచివరి వ్యక్తిని పట్టుకుని కన్విన్స్ చేయబోయాను.

అతను నెమ్మదిగా అన్నాడు "ఇప్పుడు చనిపోయింది నా కొడుకే డాక్టరు బాబూ"

నేను ఏదో చెప్పేలోపునే అతను కదలి, గుంపులో కల్సిపోయాడు. నిస్సహాయంగా వాళ్ల వెనకే నేనూ.

చీకటి తెరల మధ్య ఉగున్న ఆ చిన్న పాక చుట్టుగా పరిసరాలు కాంతితో వెలుగుతున్నాయి. కొందరు కాత్యాయిని పారిపోకుండా గుట్టక్రింద ఎప్పుడో కాపలా కాసారు. జనం పాకని చుట్టుముట్టారు.

తలుపు ఓరవాకిలిగా వేసుంది తలుపు తెరవగానే ఎదురుగా కనబడ్డ దృశ్యానికి అందరూ విభ్రాంతులయ్యారు.

మండుతున్న వాల్కనోలా దివిటీల సమూహం. లావా ప్రవాహంతో కొట్టుకుపోతున్న

> **ఆ నలుగురు**
>
> ఇనెస్పెక్టర్ ప్రజలను అడిగాడు.
>
> "అక్కడ నలుగురు కొట్టుకుంటుంటే మీరంతా ఎందుకు విడదీయడానికి ప్రయత్నించలేదు."
>
> "మొదట అక్కడ కొట్టుకున్నది ఇద్దరేనండి. విడదీద్దామని ప్రయత్నించడం వల్లనే మొత్తం నలుగురయ్యారు" చెప్పారెవరో.
>
> కె.వి.మధుసూదనరావు

చిన్న జింకపిల్ల కళ్లల్లోని అసహాయత, వేదన... కాత్యాయిని ముఖ కండరాల మీద గడ్డ కడుతోంది.

అయినా కాత్యాయిని అత్యంత సుందరగా ఉంది. ఇన్నిరోజులూ ముతక చీరలో విరబోసుకున్న జుట్టు వెనక అస్పష్టంగా దాచిపెట్టగలిగిన ఆమె అందం, ఈ రోజు వసంతంలో అడవిలో వదిలివేయబడింది.

గులాబీ రంగు చీర, జాకెట్ ధరించి, వాలు జడ అల్లుకుని, చిన్న చిన్న నగలు అలంకరించుకుని, అప్పుడే మంచు స్ప్రే చేసిన శ్వేతగులాబిలా ఉంది. ఒకచేతిలో రెండు పుస్తకాలున్నాయి. కుడిచేతిలో బిగుసుకుంటున్న వేళ్ల మధ్య తల బాదుకుంటున్నట్లు రెపరెపలాడుతున్న కాగితం.

చూడగానే తెల్సిపోయింది ఆమె చనిపోయి ఎక్కువసేపు కాలేదని.

ఆమె చేతిలో కాగితం తీసుకున్నాన్నేను. పెద్దగా చదవడం నా బాధ్యత అనుకున్నాను. ఆ మరణ వాంఙ్మూలం.

ఈ ఊరి ప్రజలారా,


నేను మీరనుకుంటున్నట్లు ప్రమాదకరమైన వ్యక్తిని కాను. ఓ నిర్భాగ్య జీవిని. ప్రేమించిన వాడ్ని భర్తగా పొంది, అతనే సర్వస్వమనుకుని, ఈ ఊరిగడ్డ మీద అడుగుపెట్టాను. కలలు కనే కళ్లు, చిటికీ మాటకీ కందే బుగ్గలు, భర్తమీద నుంచి వీచేగాలి తెమ్మెరకి సైతం పరవశించే కొత్తదనపు తీవ్రత, వీటన్నింటితో వచ్చిన ఆడపిల్లని.

గడపలో అడుగు పెట్టొద్దని శాసించారు మావయ్య. మా మానాన మమ్మల్ని వదిలేసిన ఆయన్ని నేనెప్పుడూ తప్పు పట్టను. నా భర్త వెళ్లి అడగితే కొంత ఆస్తి కూడా ఇచ్చారు.

అయితే మమ్మల్ని వేటాడింది దొరబాబు అతనికి సాంప్రదాయపు పట్టింపు లేదు. అసలు ఏ ఆదర్శమూ లేదు. అందమైన అమ్మాయిల్ని అనుభవించడమనే పెద్ద బలహీనత ఉంది. నన్ను స్త్రీగానే చూసాడు తప్ప తమ్ముడి భార్యగా గుర్తించలేదు.

నా భర్త లేని సమయాల్లో చాలాసార్లు వచ్చి నన్ను బలవంతం చెయ్యబోయాడు. నేను పులిలా తిరగబడ్డాను. నేనొప్పుకుని ఉంటే ఉదారంగా నా అవసరాలు చూసేవాడేమో. నా మీద కాంక్షతో పాటు ఆస్థి కాజెయ్యాలన్న దుర్బుద్ధి నా భర్తని బలి తీసుకున్నాయి. చాలా చాకచక్యంగా నా భర్తను చంపేసి వచ్చి "నన్నూ ఉంచుకుంటానని" చెప్పిన కర్కోటకుడు వాడు. బాబుని తీసుకుని ఈ ఊరొదిలి వెళ్లిపోదామనుకున్నాను. అయితే ఈ విశాల విశ్వంలో ఎక్కడకెళ్లినా ఇలాంటి దుర్మార్గులు ఎదురవుతూనే ఉంటారు. అదీ కాకుండా నేను చదివిన కాస్త చదువు? ఏం ఉద్యోగాలొస్తాయి? ఇక్కడుంటే ఆర్థిక బాధ ఉండదు. న్యాయంగా రావాల్సిన ఆస్థిని నా కొడుకు పోగొట్టుకోనక్కర్లేదు.

అందుకే ఇక్కడే ఉండదల్చుకున్నా. అయితే దొరబాబే కాదు చాలా మంది నన్ను వెంటాడటం మొదలుపెట్టారు. అందుకే నే:



...మేజ్ ఏర్పరచుకున్నాను. మొదట్లో శ్మశానంలో అడుగు పెట్టాలంటే వణికిపోయే దాన్ని. కాని తప్పదు. నేను ఆర్భాటంగా ...ం పట్టుకుని వెళ్లి చేసేదేమీ లేదు, నా భర్త ...మాధికి నివాళులర్పించడం తప్ప.

అందరూ నాకు భయపడటం ప్రారంభించారు. కొళ్లు కూడా పూర్తిగా అందుతూ వచ్చాయి.

దొరబాబు నన్నూరికే వదలడని నాకు తెలుసు.

మెల్లమెల్లగా అతను నా ఉనికిని వ్యతిరేకరించడం మొదలుపెట్టాడు. నాకూ తెల్సు... అతనికి ఎప్పుడో ఒకప్పుడు నన్ను ...టు వేసే అవకాశం వస్తుందని.

పిల్లలు చనిపోతున్నారు. అది నా మంత్ర ప్రభావం కాదు. మెదడు వాపు వ్యాధితో. నేను చనిపోయిన తర్వాత కూడా పిల్లలు చనిపో వచ్చు. డాక్టర్ని పిలిపించండి.

నాకు చనిపోవాలని లేదు. నా కొడుకు బ్రతుకు తీర్చిదిద్దే అవకాశం కోసం బ్రతకాలని ఉంది కాని దూరం నుంచి కదుల్తున్న కాగడాల్ని చూడగానే నాకు ప్రాప్తించబోయే దుర్దశ నన్నీ పనికి పురికొల్పుతోంది.

నేను చనిపోతున్నది దొరబాబు నీచప్రవృత్తివల్లే. నేనే కాదు ఏ మనిషీ దయ్యాల్ని కొలిచి అద్భుతాన్ని చెయ్యలేడు. ఎందుకంటే అసలు దయ్యాలే లేవు కాబట్టి. క్రూరమైన ఆలోచన్లు ఉన్న మనిషి మనసే డెవిల్. ఆ దయ్యానికి బలవుతున్నాన్నేను.

అయితే నేను నా బిడ్డకి అన్యాయం చెయ్యదల్చుకోలేదు. ఇందరిలో ఏ ఒక్కరో కాస్త దయతో ఆలోచించలేరా? అన్న ఆశతో ఈ ఉత్తరం ఎంతో వేగంగా రాసాను, ఎందుకంటే చావు మీ రూపంలో తరుము కొస్తోంది కాబట్టి.

నా బిడ్డకి న్యాయం జరిగేలా చెయ్యమని ప్రార్థిస్తున్నాను. ఇదే నా చివరి కోరిక.

కాత్యాయిని.

అందరి మొహాలూ పాలిపోయాయి. కొందరి కళ్లు చెమ్మగిల్లాయి.

ఆమె చేతిలో ఉన్న పుస్తకాలు డైరీ, ఆల్బమ్.

డైరీ, ఆమె జీవితంలో వెలుగు నీడల్ని గుండెల్లో బాధపర్చుకున్న కాగితాల దొత్తి అయితే.

ఆల్బమ్ ఆమె జీవితంలో చోటు చేసుకున్న అందమైన క్షణాల గుత్తి.

ఎంత అద్భుతమైన స్త్రీ!

'ఈ ప్రపంచంలో ఉన్న కోట్లాది జంటల్లో ఏ ఒక్కరికైనా ఈమె భావుకత్వం ఉంటుందా?' అన్న అనుమాన మొచ్చేంత హృద్యంగా... డైరీలో ఆమె భావలహరి.

చదువుతున్న నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయి

*


# రాష్ట్రంలో ఇంటర్మీడియట్ స్థాయిలో ర్యాంకు సాధించిన ప్రప్రథమ సంస్థ!

# అమరావతి రెసిడెన్షియల్ కాలేజీ

మెడికల్ కాలేజీరోడ్, జిల్లా కోర్టు ఎదుట, గుంటూరు-4

విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు — ఫోన్ 34665

కళాశాల నిర్వహిస్తున్న కోర్సులు:

రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సు

M.P. మరియు Bi.P గ్రూపులు (ఇంగ్లీషు తెలుగు మీడియం)

మెడికల్ & ఇంజనీరింగ్ ఎంట్రన్స్ లాంగ్ టర్మ్ & షార్ట్ టర్మ్ కోచింగ్

IIT - JEE LONG-TERM COACHING

DIRECTOR